www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 21, సెప్టెంబర్ 2024 పేజీలు: 04



# గాలి దుమారానికి వరి పొలాలు నేలమట్టం



## అరచేతిలో ప్రాణాలు పెట్టుకున్న రైతులు

- పంట ఎప్పుడు చేతికొస్తుందో అని వేచి చూస్తున్నా రైతులు..
- వానదేవర మాపై కరుణ చూపరా..?

4







## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో రెండో రోజు ప్రచారం నిర్వహించిన అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ అక్టోబర్ 20 :

మహారాష్ట్రలో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్స్ చిక్కుడు వంశీకృష్ణ యావత్ మాల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓట్ లేవలేదు ఏంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించి యావత్ మాల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలసాహెబ్ మగుల్కర్ తో కలిసి నియోజకవర్గంలోని బూతు లెవల్ సమక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లేవా లెజెండ్లు మిగతా 2లో..

# బాలుర ఆశ్రమ పాఠశాలలో సీతక్క ఆకస్మిక తనిఖీ..

తాడ్వాయి, ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి-అక్టోబర్ 20:

**బయ్యక్క పేట ఈ రోజు సమ్మక్క** సారలమ్మ తాడ్వాయి మండలం లోని బయ్యక్క పేట బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లలకు వండుతున్న వంట గది నీ పరిశీలించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీ ణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సంద ర్భంగా విద్యార్థులతో కాసేపు వాలి బాల్ ఆడి వారితో కాసేపు ముచ్చటించారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఆశ్రమ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు అన్ని మిగతా 2లో..





నేటి ఫోకస్ న్యూస్
సోమవారం 21, సెప్టెంబర్ 2024

# బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీతక్క





(మొదటిపేజీ తరువాయి..)

సౌకర్యాలు కల్పిస్తుంది అని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతమైన చదువులు చదివి మీ తల్లీ తండ్రులకు మంచి పేరు తీసుకురాదవాలని కష్ట పడి చదువుతే మంచి భవిష్యత్ ఉంటుందని హాస్టల్ లో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని లేదా సంభందిత అధికారుల దృష్టికి తీసుకుపోతే వెంటనే పరిష్కరిస్తామని పిల్లలకు మంచి ఆహారం అందించాలని వంట వండే వాళ్ళు శుభ్రత పాటించాలి ప్రతిదీ జాగ్రత్త పాటించి తీరాలి అని మంత్రి వర్యులు సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాణోత్ రవి చందర్ పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## మాలల మహా పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ

నేటి ఫోకస్ న్యూస్ శ్రావణ్ రాయపర్తి:

ఈరోజు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో రాయపర్తి గ్రామ మండల అధ్యక్షుడు ఉబ్బని సింహాద్రి జిల్లా అధ్యక్షుడు బొల్లం రామ్ కుమార్ అధ్యక్షతన ఈనెల 25న జరగబోయే మాలల మహాపాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ చేసిన అనంతరం అయన మాట్లాడుతూ రాజ్యాంగంలో అంటరాని కులాలన్నింటిని కలిపి సమూహంగా చూపుతు సామాజిక కోణంలో ఆర్టికల్ 341లో అంబేద్కర్ గారు రిజర్వేషన్లను పొందుపరిచారు కానీ నేడు ఆర్థిక కోణాన్ని చూపుతూ మనువాదులంతా ఏకమై దళితులని విభజించాలని చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. మాలలు చరిత్రలోయోధులుగా, రాజులుగా ఉన్నారే కానీ దొంగలుగా లేరు. ఈ చారిత్రక సత్యాన్ని ప్రజా క్షేత్రంలో నిలపడానికి రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 25న మొదటి విడతగా మాలల పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు ఉసిల్ల ఉదయ్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షులు కమూటం వీరస్వామి, జిల్లా యూత్ నాయకులు ఉబ్బనిమధు, మండల యూత్ అధ్యక్షులు ఉబ్బనినవీన్, రాయపర్తి మండల మాల కుల సంఘము ప్రతినిధులు ఉబ్బని వెంకటేశం, ఉబ్బని ఉప్పలయ్య,బల్లెం యాదగిరి, చీపురు సారయ్య, పంజా సురేష్, బండ ఉప్పలయ్య, ఉబ్బని రాజు, ఉబ్బని యాకయ్య పాల్గొన్నారు.

## బలమైన రాజకీయ శక్తిగా భాజపా

- మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్–అక్టోబర్ 20:

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వాహిని నగర్‌లో, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు భానుక నర్మద మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాహిని నగర్ కాలనీవాసులతో ఈటల రాజేందర్ భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే అత్యంత బలమైన రాజకీయ శక్తిగా భాజాపా ఎదిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యలను ఈటల రాజేందర్ దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే వారి సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భానుక నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ... భాజపా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేయాలని ఆదేశించారని, అందులో భాగంగానే సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆరో వార్డులో ఒక్కరోజులోనే వెయ్యి పార్టీ సభ్యత్వాలు చేయడం జరిగిందని తెలిపారు. కాలనీవాసులు స్వచ్ఛందంగా భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ దినేష్ పిర్గల్, ఉపాధ్యక్షులు సుజన కుమార్, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ జైన్, జాయింట్ సెక్రెటరీ ఆనంద్, ట్రెజరర్ రమణారెడ్డి, కమిటీ సభ్యులు కమలేష్ జైన్, అనిల్ జైన్, తుషార్ హుండీవాల, వినయ్ అగర్వాల్, శ్యామ్, ప్రమోద్ కుమార్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో రెండో రోజు ప్రచారం నిర్వహించిన అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

(మొదటిపేజీ తరువాయి..)

మనసరేంచవలసిన వ్యవహారాలపై అదేవిధంగా స్థానిక పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగినది. అదేవిధంగా గత ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏ విధంగా పనిచేశారో దానికి రెట్టింపు ఉత్సాహంతో ఇక్కడి కార్యకర్తలు పని చేయాలని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పేదలకు అండగనే ఉంటుందని. దానితోపాటు అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని గ్రామాల అభివృద్ధి చెందాలి కాబట్టే ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పోటువేయాలని తెలియజేయడం జరిగినది.





## విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

### టీఎస్ఈఈ– 327 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)–అక్టోబర్ 20:

విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఐఎన్ టియుసి టిఎస్ ఈఈ –327 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇనుగాల శ్రీధర్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని రేగురి నర్సయ్య ఫంక్షన్ హాల్లో ఐఎన్టియుసి టిఎస్ ఈఈ –327 యూనియన్ తొర్రూర్ డివిజన్ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు ఎస్కే పాషా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు అండగా ఐఎన్టియుసి ఉంటుందని అన్నారు. ఎన్పీడీసీఎల్ పరిధిలో అన్ మ్యాన్డ్ వర్కర్లకు జరిగిన అన్యాయాన్ని సిఎండి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వారికి నైపుణ్యం ఆధారంగా వేతనాలు మంజూరు చేయించడంలో సంఘం పాత్ర ఎనలేనిదన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికై సంస్థ ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సంఘ కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక సంఘాల నాయకులు ఐఎన్టీయూసీలో చేరుతున్నారని తెలిపారు. విద్యుత్ కార్మికుల సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తుందన్నారు. అనంతరం టిఆర్ వికేఎస్ యూనియన్ కు చెందిన 40 మంది రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ సమక్షంలో ఐఎన్టియుసి యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన వారికి సభ్యత్వాలు అందజేశారు. అనంతరం పాలకేంద్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు నీలం ఐలేస్, సంఘం రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ధరావత్ సికిందర్, కంపెనీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి, వరంగల్ జిల్లా కార్యదర్శి బుచ్చయ్య గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పడాల శ్రీనివాస్, పాము వెంకటేశ్వర్లు, తొర్రూరు డివిజన్ కార్యదర్శి వీరసోములు. నాయకులు ఆవుల శ్రీనివాస్, రవి శేఖర్, గోవింద్, ఎండి యాకూబ్, బోజాలు, సలుగు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.





## లాటి చార్జి ఘటనపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం

### ముత్యాలమ్మ దేవాలయం వద్ద గాయపడిన సాయి కుమార్ గౌడ్ ను పరామర్శించిన ఈటల రాజేందర్

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ అక్టోబర్ 21:

రెండు నెలలుగా వరుసగా ఆరు దేవాలయాల మీద దాడులు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. శనివారం నాడు ముత్యాలమ్మ దేవాలయం దగ్గర లాఠీచార్జిలో గాయపడిన ఓల్డ్ బోయిన్ పల్లకి చెందిన సాయికుమార్ గౌడ్ ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... హైదరాబాద్ ను అడ్డాగా చేసుకొని ముంబై, ఢిల్లీ, మధ్యప్రదేశ్ నుంచి వందల సంఖ్యలో వచ్చి ట్రైనింగ్ పేరిట ఉన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు. ముత్యాలమ్మ గుడి మీద దాడి జరిగిన తర్వాత స్వయంగా నేనే కంప్లైంట్ ఇచ్చి, పిచ్చోళ్ళు చేసిన పని కాదు, ఇది కావాలనే మా ఆత్మగౌరవం మీద దెబ్బ కొట్టారు.. సమగ్రమైన ఎంక్వయిరీ చేయండి, ప్రజలకు విశ్వాసం కలిగించాలని కోరాము కానీ ప్రభుత్వం స్పందించలేదు. మమ్మల్ని కాదు మీరు కొట్టాల్సింది, మా రక్తాన్ని కాదు మీరు కళ్ళ చూడాల్సింది, మీ దగ్గర నుండి సకాలంలో సమాచారం వచ్చి ఉంటే ప్రజలకు కొంత విశ్వాసం ఉండేది. ఇప్పటివరకు మీరు విశ్వాసం కలిగించట్లేదు కాబట్టి ప్రజలలో ఆందోళన ఉంది. వెంటనే హైదరాబాద్ గడ్డమీద ఏం జరుగుతుందో సమగ్రమైన విచారణ జరపాలని డిజిపి గారిని కోరడం జరిగింది. కేంద్ర హోం మంత్రి గారికి కూడా ఈ ఘటనపై ఉత్తరం రాశాము. శాంతిని కాపాడడం కోసం, హిందూ ధర్మాన్ని ఎవరు దెబ్బతీసిన కూడా ఉపేక్షించేది లేదని నేను తెలియజేస్తున్న. ప్రజలందరూ కూడా సమన్వయంతో కలిసికట్టుగా ఉండాలని కోరుతున్నాను. సాయి, వెంకటేష్, రఘు అనేకమందిపై లాటిఛార్జ్ చేశారు. మా పిల్లల రక్తం కాదు చిందించాల్సింది.. దుర్మార్గులను దోషులను చట్టం ముందు నిలబెట్టండి. గుడి జోలికి రావాలంటే వెన్నులో వణుకు పుట్టేలా చేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఏనుగుల తిరుపతి, శ్రీకర్ రావు, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, బిజెపి నేతలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సదాశివపేటలో బిఆర్ఎస్ నిరసన

### రైతు భరోసా ఎగవేత అందుకే నిరసన

ఫోకస్ న్యూస్ (సదాశివపేట్ టౌన్ )అక్టోబర్ :20



కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు సదాశివపేట పట్టణం ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ గారి పిలుపుమేరకు సంగారెడ్డి శాసన సభ్యుడు చింతాప్రభాకార్ ఆదేశంతో ఆదివారం సదాశివపేట మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగోళ్ల ఆంజనేయులు ఆధ్వర్యములో రైతు నిరసన కార్యక్రమం చేపట్టారు రైతులతో కలసి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పెద్దగొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ. ఎన్నికల సమయములో అమల్ కానీ హామీలు చెప్పి గద్దె నెక్కిన తరువాత రైతులకు వర్షాకాలం పూర్తి అయిన రైత్ భరోసా రైతులకు అందని ద్రాక్షలా మారిందని మండిపడ్డారు. రైతు2 లక్షల రుణమాఫీ చేశామానీ ముఖ్యమంత్రి రెవంతురెడ్డి చెబుతుంటే .మరో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇంకా రుణ పూర్తి కాలేదు కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయని చెప్పడాన్ని చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకరికి మాటపై ఒకరికి సఖ్యత లేదు అని ఇట్టే అర్థమవుతుంది యిప్పటి కైన ఇచ్చిన మాట ప్రకారం రైతులకు వెంటనే రైతు భరోసా వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమములో, మాజీ ఏం పీ పీ యాదమ్మ కిష్టయ్య, మాజీ ఏం పీ టీ సి లు సుధాకర్, సంతోష్, రవి అహ్మద్ మాజీ. సర్పంచులు లక్ష్మారెడ్డి రాములు కుమార్, సలావుద్దీన్, అశోక్, పెద్ద గొల్ల శ్రీహరి, నవీన్ కుమార్, సంగమేశ్వర. రమేష్ రాజశేఖర్ రెడ్డి సొసైటి వైస్ చైర్మన్ పొండ్నాయక్, డైరెక్టర్ విఠల్ రెడ్డి, నాయకులు శివకుమార్, కరుణాకర్, నర్సింలు, మహేందర్, రమేష్. నబీ సాబు, సురెడ్డి హరిపోద్దిన్. జంగయ్య గౌడ్, మనేయ్యస్వామి, నర్సింలు, బాలయ్య మధుకర్ రెడ్డి ,అక్షయ కుమార్, సర్వేశ్వర, సంగన్న, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతుల కోసం ధర్నా అని కేటీఆర్ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 20



అమ్రాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ ఇచ్చిన పిలుపుకు రైతులు కరువు %దీతీం% పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిన్న రాష్ట్రవ్యాప్తంగా వానకాలం రైతుబంధు వేయలేదని ధర్నా చేయమని ఆదేశిస్తే ప్రతి నియోజకవర్గంలో రైతులు ఎవరు పాల్గొనక నవ్వుల పాలు అయిందని అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రేణయ్య ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ అన్నారు గత పది సంవత్సరాల నుండి బి ఆర్ ఎస్ నాయకులు భూములను కబ్జాలు చేసుకుని వందల ఎకరాలకు రైతుబంధు పేరుతో ప్రభుత్వ సొమ్మును లూటీ చేసి గుట్టలకు రోడ్లకు అజ్ఞాత భూములకు రైతుబంధు తీసుకొని కేవలం బిఆర్ఎస్ నాయకులు లబ్ధి పొందారు వాటిని అన్నిటిని సరి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వే చేయించి అసలైన రైతులు ఎవరైతే ఉన్నారో వారికే రైతుబంధు వేయడానికి కొంత సమయం తీసుకోవడం జరిగింది గత ఎన్నికల హామీలు ఎకరాకు 15000 చొప్పున డిసెంబర్ నెలాఖరు వరకు ప్రజా ప్రభుత్వం అందరికీ రైతుబంధు అందిస్తుందని వారు అన్నారు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టించాలన్న ఉద్దేశంతో రైతులను రెచ్చగొట్టి మాట్లాడం సరైనది కాదు అని వారు అన్నారు ప్రజా పాలన ప్రభుత్వంలో గత ఎన్నికల సమయంలో ఏదైతే మాట ఇచ్చారో మాట తప్పకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేశారు అని వారు అన్నారు రానున్న రోజుల్లో కేటీఆర్ గారు ఇదే విధంగా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని వారు స్పష్టం చేశారు పది సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయలేని మీరు రుణమాఫీ గురించి రైతుల గురించి మాట్లాడే అర్హత మీకు లేదని వారు అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంబ నారాయణ, సింగల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ తిరుమలయ్య ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఖైరత్, ప్రధాన కార్యదర్శిలు మండలి శివ, జక్క రామాంజనేయులు, టౌన్ అధ్యక్షులు ఎండి నిరంజన్, నరహరి, శేఖర్, బాలు, ఆంజనేయులు ,రజిని, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లో ఛార్జింగ్ పురుగుల మందు పిచికారీ పంపులు, సోలార్ ట్రిప్స్ పంపిణి

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 20



అచ్చంపేట మండలంలోని సింగారం, ఐనోల్ గ్రామాల్లో ఆదివారం ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద రైతులకు వ్యవసాయ పరికరాలు ఛార్జింగ్ స్ప్రే పంపులు, చేలో పురుగులు, దోమల నివారణకు సోలార్ ట్రిప్స్ పంపణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులను ఉద్దేశించి ఫౌండేషన్ డివో లింగస్వామి యాదవ్ మాట్లాడుతూ అచ్చంపేట మండలాన్ని తమ సంస్థ దత్తత తీసుకోవడం జరిగిందని రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంభించాలని రసాయన ఎరువుల పురుగుల మందులను తగ్గించాలని కోరారు. రైతులకు సబ్సిడీ పై మరిన్ని పరికరాలు అందించుటకు చర్యలు తీసుకుంటామని రైతులందరికితమ సంస్థ సహాయకరిగా ఉంటుందాన్నారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సీ ఎఫ్ చరణ్, సింగారం ఉమ్మడి గ్రామ పంచాయతీ ట్రైనర్ రవీందర్ లబ్ధిదారులు, రైతులు పాల్గొన్నారు.

# బాలానగర్ లో సీపీఎం 2వ మహాసభలు విజయవంతం

## మండల కార్యదర్శిగా ఐలాపురం రాజశేఖర్ ఎన్నిక

ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ అక్టోబర్ 21:

ప్రజా ఉద్యమాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడమే సిపిఎం ప్రధాన లక్ష్మమని జిల్లా కార్యదర్శి సత్యం అన్నారు. ఆదివారం కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ మండల పరిధిలో సిపిఎం పార్టీ బాలానగర్ మండల మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి పి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణారావు హాజరయ్యారు. మహాసభలను సీనియర్ నాయకుడు చెన్నకేశవులు జండాను ఆవిష్కరించగా సీనియర్ నాయకుడు వెంకటనరసయ్య సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ముఖ్య అతిథులు పార్టీ జిల్లా కార్యదర్శి పి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణా రావు లు



మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, మూసీ ప్రక్షాళనపై అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయాలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాలానగర్ శోభన సెంటర్ లో, శ్రీ శ్రీ నగర్ ప్రాంతంలో పాదచారుల వంతెన నిర్మించాలని, మండలంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అరికట్టాలని కోరారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా ఐలాపురం రాజశేఖర్, వెంకట్ నర్సయ్య, కె ఎస్, శర్మ, విజయ, శంకర్, మాధవ్, చైతన్య, దీపరాజ్ మండల సభ్యులుగా ఎన్నిక య్యారు. ఈ సభకు పార్టీ సభ్యులు జగన్, సుగుణ, భాగ్య లక్ష్మి, భారతి, రాజ, శ్రీధర్ పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో సాయి నగర్ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ అక్టోబర్ 20

అచ్చంపేట మున్సిపాలిటీ పరిధి రెండో వార్డుల సాయి నగర్ కాలనీ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు కాలనీలో ఇప్పటివరకు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో పరిష్కరించడం జరిగిందని అదేవిధంగా ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నా ఉన్నటువంటి సమస్యలను ఎమ్మెల్యే సహకారముతో పూర్తిగా పరిష్కరించడానికి కృషి చేస్తానని ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగినది. ఇప్పటికే సాయి నగర్ కాలనీలో కొన్ని సిసి రోడ్లతో పాటు మురికి కాలువలకు కూడా టెండర్ స్థాయికి వెళ్ళిందని టెండర్ పూర్తి కాగానే డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేస్తామని తెలియజేయడం జరిగినది.

# మాలల మహా పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ



నేటి ఫోకస్ న్యూస్ శ్రావణ్ రాయపర్తి

ఈరోజు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో రాయపర్తి గ్రామ మండల అధ్యక్షుడు ఉబ్బని సింహాద్రి జిల్లా అధ్యక్షుడు బొల్లం రామ్ కుమార్ అధ్యక్షతన ఈనెల 25న జరగబోయే మాలల మహాపాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ చేసిన అనంతరం అయన మాట్లాడుతూ రాజ్యాంగంలో అంటరాని కులాలన్నింటిని కలిపి సమూహంగా చూపుతు సామాజిక కోణంలో ఆర్టికల్ 341లో అంబేద్కర్ గారు రిజర్వేషన్లను పొందుపరిచారు కానీ నేడు ఆర్థిక కోణాన్ని చూపుతూ మనువాదులంతా ఏకమై దళితులని విభజించాలని చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. మాలలు చరిత్రలోయోధులుగా, రాజులుగా ఉన్నారే కానీ దొంగలుగా లేరు. ఈ చారిత్రక సత్యాన్ని ప్రజా క్షేత్రంలో నిలపడానికి రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 25న మొదటి విడతగా మాలల పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్ర మంలో మాల మహానాడు వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు ఉసిల్ల ఉదయ్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షులు కమూటం వీరస్వామి, జిల్లా యూత్ నాయకులు ఉబ్బనిమధు, మండల యూత్ అధ్యక్షులు ఉబ్బనినవీన్, రాయపర్తి మండల మాల కుల సంఘము ప్రతినిధులు ఉబ్బని వెంకటేశం, ఉబ్బని ఉప్పలయ్య,బల్లెం యాద గిరి, చీపురు సారయ్య, పంజా సురేష్, బండ ఉప్పలయ్య, ఉబ్బని రాజు, ఉబ్బని యాకయ్య, కోరిపెల్లి యాకయ్య,బల్లెం మనోజ్ ,ఉబ్బని రాజేష్, ఉబ్బని రాజు,ఉబ్బని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# సంఘ విద్రోహ శక్తులను కఠినంగా శిక్షించాలి

**శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి నేతలపై పోలీసుల లాఠీచార్జి సరైన పద్ధతి కాదు.**

**కూకట్ పల్లి శివసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, జిల్లా కార్యదర్శి రుద్రపట్న కృష్ణమోహన్.**

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ అక్టోబర్ 21:

నిన్న ముత్యాలమ్మ దేవాలయం వద్ద హిందూ సంఘాల ప్రతినిధులపై పోలీసులు విచక్షణ రహితంగా లాఠీచార్జ్ చేయడాన్ని, కూకట్ పల్లి శివసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే,జిల్లా కార్యదర్శి



రుద్రపట్న కృష్ణమోహన్ తీవ్రంగా ఖండించారు. హిందూ దేవాలయాల పై దాడులు జరుగుతున్న క్రమంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే ప్రభుత్వం నిందితుడు పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న హిందూ సంఘాల ప్రతినిధుల పట్ల పోలీసుల వ్యవహార తీరు దారుణంగా ఉందని ఆక్షేపించారు. పోలీసుల లాఠీచార్జిలో ఓల్డ్ బోయిన్ పల్లికి చెందిన సాయి, పీకేట్ చెందిన వెంకటేష్ లకు తీవ్ర గాయాలు కావడం బాధాకరమని అన్నారు. ఇలాంటి మతోన్మాద సంఘ విగ్రహ శక్తులను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు తదితరులు పాల్గొన్నారు.



# బుర్రి యాదగిరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

## పార్టీలకు అతీతంగా నేతలు బుర్రి యాదగిరికి శుభాకాంక్షలు వెల్లువ

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ అక్టోబర్ 21:



బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న, పార్టీ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి జన్మదినం సందర్భంగా, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ లు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్టీ కోసం కృషి చేసే ప్రతి ఒక్కరిని మా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని తెలిపారు. బుర్రి యాదగిరి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఎమ్మెల్యే, కార్పొరేటర్, బిఆర్ఎస్ పార్టీ నేతలు, పార్టీలకు అతీతంగా నేతలు బుర్రి యాదగిరి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నర్సింగ్ రావు, గణేష్ యాదవ్, మన్నే ఉదయ్ యాదవ్, చందు యాదవ్ వెంకట్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# గాలి దుమారాలకు నేల మట్టమవుతున్న వరి పొలాలు

**అరచేతిలో ప్రాణాలను పెట్టుకున్నా అన్నదాతలు..**

**పంట ఎప్పుడు చేతికొస్తుందో అని వేచి చూస్తున్నా రైతులు..**

**వానదేవర మాపై కరుణ చూపరా...**

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి

రాయపర్తి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో మూడు రోజులుగా కురుస్తున్న మోస్తారు వర్షాలతో ఈదురు గాలి దుమారాలతో చేతికి వచ్చిన వరి పంటలు నేల మట్టమవుతున్నాయి. ఆరు నెలలు కాయ కష్టం చేసి అప్పులో సాపులో తెచ్చి పెట్టుబడి పెట్టి తీరా చేతికి వచ్చే సమయంలో చేసిన కష్టం ఇక్కడ చేజారి పోతుందో అని రైతులు వాళ్ల ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. వానదేవరా మాపై కర్ణ చూపరా అంటూ ఆ దేవుని ప్రార్థిస్తూ వేడుకుంటున్నారు.